**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.21-01-2017.**

# <u>పోలీస్ కానిస్టేబుళ్ళ వ్రాత పరీక్షా కేంద్రాల వద్ద "144వ సెక్షన్" అమలు</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ నందు టూటౌన్ మరియు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌ల పరిధిల్లో మొత్తం 11 పరీక్షా కేంద్రాల్లో ది.22.01.2017న ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డుకు సంబంధించి పోలీస్ కానిస్టేబుళ్ళ నియామక ప్రక్రియలో భాగంగా ప్రాధమిక పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్ధులకు **(పోలీస్ శాఖకు సంబంధించి సివిల్/ఆర్మ్‌డ్ రిజర్వ్ మరియు జైళ్ళ శాఖకు సంబంధించి వార్డర్ పోస్టులు)** వ్రాత పరీక్షలు జరుగనున్నాయి.

ఈ పరీక్ష నిర్వహణ సందర్భంగా ఎటువంటి అవకతవకలు మరియు అంవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పరీక్షల నిర్వహణ ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా విజయవాడ పోలీస్ కమీషనర్ మరియు మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మెజిస్ట్రేట్ శ్రీ డి.గౌతమ్ సవాంగ్ ఐ.పి.యస్. గారు కమీషనరేట్ పరిధిలో వాత్ర పరీక్షలు జరుగబోవు కేంద్రం వద్ద **<u>ది.22.01.2017 న '144(2) సి.ఆర్.పి.సి.సెక్షన్'</u>** అమలుకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

" 144వ సెక్షన్" అమలులో ఉన్న సమయంలో పరీక్షలు జరుగు కేంద్రం వద్ద 250 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకుమించి ఎక్కువ మంది జనం గుమిగూడరాదు మరియు కర్రలు లేదా ఎటువంటి అయుధాలు, రాళ్ళు పట్టుకుని తిరుగరాదు. అలాగే పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఇంటర్‌నెట్ సెంటర్లు మరియు జిరాక్స్ తదితర షాపులు తెరువరాదని తెలియజేస్తున్నాము.

--xx--